శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కుటుంబం



**నెల్లూరు రూరల్, జనవరి 17, ప్రభాతవార్త :** తూర్పు రాయల సీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నెల్లూరు నగర వైసిపి ఇన్చార్జ్ పర్వత రెడ్డిచంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు శుక్రవారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనంలో కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఆలయ పండితులు ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు

## రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి



**నెల్లూరు,జనవరి17 ప్రభాతవార్త-విద య** నగరంలోని స్థానిక దర్గామిట్టలో వెలసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని శుక్రవారం సర్వేపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దర్శించి ప్రత్యేక పూజలు గావించారు. తోలుత ఆలయ పూజారులు, పండితులు ఆయనకు సంప్రదాయంగా సాదర స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం సోమిరెడ్డి విలేకరులతో మాట్లాడుతు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. త్వరలోనే ఎన్నికల హామీలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన గిరిధర్ రెడ్డి



**నెల్లూరు, జనవరి 17, ప్రభాతవార్త, కలెక్టరేట్** నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్‌తో తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు పుష్ప గుచ్ఛం అందజేశారు. నెల్లూరు రూరల్ నియోజక వర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అపరిష్కృతంగా ఉన్న వివిధ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. వాటి పట్ల జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**వింజమూరు, జనవరి 17, ప్రభాతవార్త:** మండలంలోని బొమ్మరాజుచెరువు గ్రామంలో తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ బాధితులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో తోడ్పడుతుందని, చాలామంది నిరుపేదలు ఆసుపత్రులపాలై ఆర్థికంగాఎంతో ఇబ్బంది పడుతున్న వారికి సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబంలో కష్టం ఎదురైతే ఆ కుటుంబానికి పెద్ద కొడుకుగా ఆదుకుంటానని మాటిచ్చి ఆమాటను నిలబెట్టుకోవడం సంతోషకరమన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా 21లక్షలా 35వేల రూపాయల విలువగల 16చెక్కులను బాధితులకు అందించడం సంతోషకరమన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ద్వారా బాధితులకు అందించిన సహాయనిధి ఆర్థికంగా ఆకుటుంబాలకు ఎంతగానో తోడ్పాటును అందిస్తుందన్నారు.

## అనధికార లేఅవుట్లపై మున్సిపల్ అధికారులు దాడులు

### జెసిబిలతో రోడ్లు ధ్వంసం... సర్వేరాళ్లు తొలగింపు



**కావలి, జనవరి 17 ప్రభాతవార్త** కావలి మున్సిపాలిటిపరిధిలోని అనధికార లేఅవుట్లపై కావలి మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్, సిబ్బంది శుక్రవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. జెసిబితో రోడ్లు ధ్వంసం చేశారు. హద్దురాళ్లు తొలగించేశారు. ఈ సందర్భంగా కమీషనర్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ కావలిపట్టణంలోని మద్దూరుపాడు, అడవిరాజుపాలెంలోని సర్వేనెంబరు 204, 208, 209, 210, 211 సర్వేనెంబర్లు గల విస్తీర్ణంలో 19.91 ఎకరాలు, ముసునూరు టీచర్స్‌కాలనీలోని సర్వేనెంబరు 1919గల విస్తీర్ణంలో 2.5 ఎకరాలు అనధికార లేఅవుట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈ లేఅవుట్ల పరిధిలోగల ప్లాట్ల సరిహద్దురాళ్లను, రోడ్లు, కాలువలు జెసిబిద్వారా తొలగించడం జరిగిందని తెలిపారు. ఈ లేఅవుట్లలో ఎటువంటి అనుమతులు ఇవ్వబడదన్నారు. ప్రజలు ఈ అక్రమ లేఅవుట్లలో ప్లాట్లు కొని నష్టపోవద్దని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలియచేయడం జరిగిందన్నారు. ఇదిలాఉంటే 127 ఎకరాలు అక్రమ లేఅవుట్లు మున్సిపాలిటి పరిధిలో ఉన్నాయని మీడియా సమావేశంలో వెల్లడించిన మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్ పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టకుండా అప్పుడప్పుడూ మొక్కుబడిగా అక్రమలేఅవుట్లపై దాడులు నిర్వహిస్తూ పబ్బం గడుపుకుంటున్నారన్న విమర్శలు కావలిలో వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమలేఅవుట్లలో ఇళ్లకు ప్లాన్‌లు ఇచ్చిన అధికారులను సస్పెండ్ చేయాలని కావలి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమలేఅవుట్లు వేసేదాక చోద్యం చూస్తున్న అధికారులపై చర్యలు చేపట్టాలని కూడా ప్రజలు కోరుతున్నారు.



## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, జనవరి 17, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 1927 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 69.890టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 650, పెన్నా డెల్టాకు 2550, కండలేరు వరద కాలువకు200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.470 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## జిల్లా అంతా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివస్ కార్యక్రమం నిర్వహించాలి



**నెల్లూరు, జనవరి 17, ప్రభాతవార్త కలెక్టరేట్** ప్రతినెల మూడవ శనివారం జిల్లా అంతా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివస్ కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి స్వచ్ఛతా కార్యక్రమా లపై చేపట్టవలసిన అంశాలపై దిశా నిర్దేశం చేశారు. స్వచ్ఛత కార్యక్రమాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతిస్తుందని ప్రతి మూడవ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివస్ కార్యక్రమాలలో ప్రజలు ఎక్కువగా భాగస్వాములు అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో, పట్టణాలలో వీధులను, డ్రైనేజీలను, త్రాగునీటి వనరులను, ఓహెచ్ఎస్ఆర్లను శుభ్రపరచడం చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటికే మంజూరు చేసిన సోక్ పిట్లపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ గ్రౌండ్ అయ్యేవిధంగా చూడాలని డ్వామా అధికారులకు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై వైద్య శాఖ అధికారులు, సిబ్బంది గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు కూడా పరిశుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలపై ర్యాలీలు నిర్వహించి ప్రతిజ్ఞ చేయాలన్నారు. పంచాయితీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, గ్రామీణాభివృద్ధి, డ్వామా,వైద్య ఆరోగ్య శాఖ,మునిసిపల్ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో కీలక పాత్ర వహించాలని, ప్రజలను, ప్రజా ప్రతినిధులను పెద్ద ఎత్తున భాగ స్వాములను చేయాలన్నారు. ప్రతి శాఖలో ఈ కార్యక్రమాలను సమన్వయ పర్చడానికి ఒక నోడల్ అధికారిని నియమించామన్నారు.

**విఆర్‌సి సెంటర్ నుండి శనివారం ఉదయం ర్యాలీ**

శనివారం ఉదయం నెల్లూరు వి ఆర్ సి సెంటర్ నుండి ర్యాలీ నిర్వహించి, మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేస్తారు. వీఆర్సీ సెంటర్లో జరిగే ర్యాలీలో జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు.

## అనుమతులు ప్రకారం లేని నిర్మాణాలను పిల్లర్ల దశలోనే తొలగించండి కమిషనర్

### - అప్రూవల్ ప్లాన్ ను ప్రదర్శించాలని - పిల్లర్ల స్థాయి దశలోనే నిర్మాణాలను గుర్తించాలి



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 17, ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో పట్టణ ప్రణాళిక విభాగం నిర్మాణ అనుమతులు ప్రకారం లేకుండా నిర్మిస్తున్న భవనాలను పిల్లర్ల స్థాయి దశలోనే గుర్తించి నిర్మాణాలను తొలగించాలని కమిషనర్ సూర్యతేజ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులకు సూచించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో వారాంతపు సమీక్ష సమావేశాన్ని శుక్రవారం నిర్వహించి ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ సమయంలో తప్పనిసరిగా అనుమతులు, ప్లాన్ నమూనాలు అందరికీ కనిపించేలా ప్రదర్శించాలని, అలా ప్రదర్శించని భవనాలను గుర్తించి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. నిర్మాణం పిల్లర్ల దశ దాటి పూర్తిస్థాయికి చేరుకున్న తర్వాత నిర్మాణాన్ని అనుమతులు లేని కారణంగా తొలగించాల్సి వస్తే యజమానులకు భారీ నష్టం చేకూరుతుందని ముందుగానే హెచ్చరించాలని కమిషనర్ సూచించారు. నిబంధనలను ఉల్లంఘించిన వారికి పి.ఓ. సీ.ఓ, నోటీసులు జారీ చేసి ఛార్జ్ షీట్ ఓపెన్ చేయించాలని సూచించారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు తీసుకోకుండా భవనాలను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న వారిని గుర్తించి వెంటనే నోటీసులు జారీ చేయాలని కమిషనర్ ఆదేశించారు. అనుమతులులేని ఫ్లెక్సీలను గుంజలతో సహా తొలగించేయాలని, అనధికార ప్రకటనల ,పోస్టర్లను ఇతర ప్రచారాలను తొలగించే చర్యలను ప్రతిరోజు పర్యవేక్షించాలని ఆదేశించారు. భవన నిర్మాణాలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ నిర్మాణ సామాగ్రితో వీధులు ఆక్రమణలకు గురవకుండా చర్యలు తీసుకోవాలని, నిర్మాణ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రకటనలను పన్నులను అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి తప్పనిసరిగా వసూలు చేసి జమ చేయించాలని కమిషనర్ సూచించారు. అనధికార లేఔట్లను గుర్తించి వాటి యజమానులకు అవగాహన కల్పించి రెగ్యులర్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వార్డ్ సచివాలయ కార్యదర్శులతోపాటు ప్లానింగ్ విభాగాలోని అధికారులంతా ఏ ఒక్క ఫైలు తమ లాగిన్లలో పెండింగ్ ఉంచుకోకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేసేస్తూ ఉండాలని కమిషనర్ ఆదేశించారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు అందరూ సమీక్షించుకొని ప్రణాళిక బద్ధంగా తమకు కేటాయించిన విధులను నిర్వహించాలని కమిషనర్ సూచించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు 45/2 సచివాలయం వార్డు ప్లానింగ్ కార్యదర్శి పార్థసారథికు షోకాజ్ నోటీసులు జారీ చేయమని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సిటీ ప్లానర్ హిమబిందు, డీ.సీ.పీ. పద్మజ, ఏ.సీ.పి. వేణు, టిపిబిఓ లు వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



## అన్న క్యాంటీన్ల నిర్వహణ తీరు మెరుగుపరచండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 17,ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్న క్యాంటీన్లను నిరంతరం పర్యవేక్షిస్తూ వాటి నిర్వహణ తీరును మెరుగుపరచాలని కమిషనర్ సూర్య తేజ అధికారులను ఆదేశించారు. అన్న క్యాంటీన్ల నోడల్ అధికారులు, క్యాంటీన్ ల నిర్వాహకులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ పరిధిలో పాత మున్సిపల్ ఆఫీస్, తడికల బజార్ కూడలి, ఇందిరా భవన్ రోడ్డు, ఫిష్ మార్కెట్, వెంగళరావు నగర్, మద్రాసు బస్టాండ్, రామ లింగాపురం కూడలి ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి ప్రజలకు మూడు పూటలా ఆహారాన్ని అందిస్తున్నామని తెలియజేశారు. అన్న క్యాంటీన్లలో క్వాలిటీ, క్వాంటిటీలను మెరుగుపరిచి, ఆహారంలో రుచి శుచి ఉండేలా అధికారులు, సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షించాలని ఆదేశించారు. అన్నా క్యాంటీన్ ల నిర్వాహకులు ప్రతీ క్యాంటీన్ లో తప్పనిసరిగా 7 మంది సిబ్బంది ఉండేలా చూసుకోవాలని, తయారీ ప్రాంతం నుంచి క్యాంటీన్‌లకు సరఫరా చేసేందుకు, క్యాంటీన్లో ప్రజలకు వడ్డించేందుకు అవసరమైన మేరకు సిబ్బందిని పెంచుకోవడంతో పాటు తోపులాటలు జరగకుండా సెక్యూరిటీ ఏర్పాట్లను పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. సిబ్బంది హాజరు పట్టిక, విజిటర్స్ హాజరు పట్టిక, ఫిర్యాదుల పట్టికలను ప్రతి క్యాంటీన్లో ఏర్పాటు చేయాలని, అదేవిధంగా అన్ని క్యాంటీన్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ విభాగం ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి క్యాంటీన్లో స్వచ్ఛమైన తాగునీరు కోసం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు, పరిసరాల పరిశుభ్రత, ఎప్పటికప్పుడు ఆహారపు ప్లేట్లను శుభ్రపరచడం, ఆహారం అందించే వేళలను రద్దీ మేరకు పెంచడం, ఎక్కువ ఆహారం అవసరమైన క్యాంటీన్‌కు ఎక్కువ మొత్తంలో సరఫరా చేయడం వంటి అంశాలపై దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పోలీసు విభాగం వారి సహకారంతో అన్ని క్యాంటీన్లలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని సూచించారు. అన్న క్యాంటీన్ల నిర్వహణకు సంబంధించిన ఏ ఒక్క అంశాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఏవైనా సమస్యలు ఉంటే తప్పనిసరిగా తమ దృష్టికి తీసుకురావాలని కమిషనర్ నోడల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు చెన్నుడు, ఇనాయతుల్లా, వేణు,రహంతూజానీ, డాక్టర్‌చైతన్య, శ్రీనివాసులు, శేషగిరిరావు, క్యాంటీన్‌ల నిర్వాహకులు గణేష్, అనిల్, సాయి, నిఖిల్ పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకంలో బయటపడిన అవినీతి

### - 7మంది సస్పెన్షన్
### - 13 లక్షల రూపాయల రికవరీకి ఆదేశం



**వింజమూరు, జనవరి17,ప్రభాతవార్త:** మండలంలో శుక్రవారం జరిగిన ఉపాధిహామీ ప్రజా వేదిక కార్యక్రమంలో అవినీతి బయటపడింది. గుండెమడకల, ఎ.కిస్తీపురం, నందింగుట, వింజమూరు పంచాయతీలకు సంబంధించి 7మంది ఉపాధిహామీ సిబ్బంది సస్పెన్షన్‌కు గురయ్యారు. నలుగురు క్షేత్ర సహాయకులు, ఇద్దరు టెక్నికల్ సహాయకులు , ఒక ఇంజనీంగ్ కన్సల్టెంట్ ఉన్నారు. వీరి నుండి 13లక్షల రూపాయలు రికవరీ చేయాలని పిడి గంగాభవాని తెలిపారు. గతంలో జరిగిన పనులపై సోషల్ ఆడిట్ బృందం క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి నివేదికలు అందజేశారు. సుమారు కోటి రూపాయలకు పైగా అవినీతిజరిగిందని కానీ బహిరంగసభలో అధికారులు 13లక్షలకు నిర్ధారించి రికవరీ కి ఆదేశించారు. ఆరు బృందాలు తమ తనిఖీల్లో ముఖ్యంగా మస్టర్‌లో తేడాలు, సంతకాలు లేకుండానే చెల్లింపులు చేయడం, చనిపోయినవారిపేర్లు మీద మస్టర్లు వ్రాయడం ,కిందిస్థాయి ప్రభుత్వ ఉద్యోగులు కూడా జాబ్‌కార్డులు పొందినట్లు గుర్తించడం ఇలాంటి అవకతవకలను గుర్తించి నివేదికను అందజేసినట్లు తెలిపారు. శంఖవరం పంచాయతీలోని వెంకటాద్రి పాళెంలో గత సంవత్సరం జరిగిన అవకతవకలను గుర్తించి సుమారు 50లక్షల వరకుజరిగిందని దానిపై క్షేత్ర స్థాయి విచారణ జరిపామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడిఓ శ్రీనివాసరెడ్డి, క్వాలిటీ కంట్రోలర్ బాబు, జిల్లా విజిలెన్స్ అధికారి, ఉదయగిరి ఎపిడి ఆర్.గాయత్రిదేవి, ఎంపిడిఓ ఎం.డి.సుభాన్, క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్ పి.చెన్నయ్య, తనిఖీ బృందం ,నాయకులు అంకినపల్లి ఓబులు రెడ్డి, చల్లా వెంకటేశ్వర్లుయాదవ్, శ్రీను, శివ, ఆయా పంచాయతీల ప్రజలు పాల్గొన్నారు.

## స్థల వివాదంలో ఘర్షణ

### -స్టేటస్‌కో ఉన్నా ఆక్రమించేందుకు ప్రయత్నించిన ముస్లింలు
### - తమకు న్యాయం చేయాలని రోడ్డుపై బైటాయించిన జడ్పీటీసీ

**లింగసముద్రం, జనవరి 17, ప్రభాతవార్త** గతంలో స్థలం వివాదం జరిగి ఆ వివాదం కోర్టు దాకా వెళ్లి కోర్టు స్టేటస్‌కో ఉన్నప్పటికి ఆ స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో రెండు వర్గాల మధ్య ఘర్షణ ఏర్పడిన సంఘటన మండలంలోని పెద్దపవని గ్రామంలో శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే పెద్దపవని గ్రామంలో శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. పెద్దపవని గ్రామ సర్వే నెంబర్ 439/1లోని గ్రామ కంఠంలో కొంత స్థలాన్ని జడ్పీటీసీ డాక్టర్ చెన్ను నళిని పద్మ గతంలో ముస్లింల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ రిజిస్ట్రేషన్ చేయించుకున్న విషయం గ్రామంలోని ముస్లింకు తెలియడంతో వివాదం చెలరేగింది. గత సంవత్సరం ముస్లింలు ఆ స్థలం వద్దకు వెళ్లి ఈ స్థలం పీర్ల చావడిగా ఉండేదని, దీనిని మీరు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని అడిగారు. ఆ సమయంలో జడ్పీటీసీ వారు ముస్లిం పెద్దలు మాకు అమ్మగా మేము రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని చెప్పారు. దీంతో అప్పుడు స్థల విషయం వివాదంగా మారడంతో జడ్పీటీసీ కుటుంబ సభ్యులు కోర్టుకు వెళ్ళగా కోర్టు స్టేటస్‌కో విధించింది. అయితే ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం విషయం గ్రామంలోని ముస్లింలకు తెలియడంతో గత సంవత్సరం ముస్లింలు ఆ స్థలం వచ్చక వెళ్లి ఈ స్థలం పీర్లచావడిగా ఉండేవని, దీనిని మీరు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని అడిగారు. ముస్లిం పెద్దలు మాకుఅమ్మగా మేము రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని ఇచ్చే టిసి కుటుంబ సభ్యులు చెప్పారు. అప్పుడు స్థల విషయం వివాదంగా మారడంతో జడ్పీటీసీ కోర్టుకు వెళ్ళగా స్టేషస్ విధించింది. మరో సారి ముస్లింలు ఆ స్థలంలోకి వెళ్లి ఇనుపకంచ వేసేందుకు జేసీబీని తీసుకెళ్లారు. టీడీపీ నాయకులు షేక్ రఫీ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం ఆ స్థలం వద్దకు వందల సంఖ్యలో ముస్లింలను తీసుకువచ్చి జేసీబీతో గుంతలు తీసి పెన్సింగ్ వేయడానికి రావడంతో జడ్పీటీసీ, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు అక్కడకు చేరు వారించడంతో ఘర్షణ నెలకొంది. జేసీబీతో గుంత తీస్తుండగా గ్రామ స్తులు అడ్డుకోవడంతో జేసీది తొండం తగిలి ఎస్సై మహబూబ్ సుభా నితో పాటు కొందరు చతికిల పడ్డారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొని ఒకరిపై ఒకరు దాడి చేసుకునే వారు దాడితో జడ్పీటీసీ బంధు వులకు స్వల్ప గాయాలయ్యాయి. అనంతరం పోలీసులు చెదరగొట్టారు. దీంతో జడ్పీటీసీ నళిని పద్మ రోడ్డు మీద బైటాయించి ధర్మా చేశారు. కోర్టు పరిధిలో ఉన్న స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అధికారులు కోర్టు ఆదేశాలను కూడా పరిగణలో తీసుకోకుం డా వ్యవహారించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వివాదస్పదంగా ఉన్న స్థలంలో ముస్లింలు ఫెన్సింగ్ వేయడం జరిగింది.



## సభ్యత్వాల్లో ఆత్మకూరు ద్వితీయస్థానం

**అనంతసాగరం, జనవరి17,ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ ఏర్పడిన అనంతరం పార్టీ సభ్యత్వాల్లో ఆత్మకూరు నియోజకవర్గం రాష్ట్రంలోనే ద్వితీయస్థానంలో కొనసాగుతోదని నెల్లూరుజిల్లా తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కమ్మ ప్రభాకర్‌నాయుడు పేర్కొన్నారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శిష్యుడిగా మండల నాయకుడు , మాజీ ఎన్‌డిసిసిబి చైర్మెన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి ఆదేశాల మేరకు యువత పార్టీ సభ్యత్వాలను పొందుతూ పలువురిని చేర్పిస్తూ పార్టీ బలోపేతానికి అండగా నిలిచారన్నారు. నెల్లూరుజిల్లాలో ఆత్మకూరు నియోజకవర్గంలో ఎక్కువ పార్టీ శాశ్వత సభ్యత్వాలు పొందిన మండలం అనంతసాగరం అని కమ్మ ప్రభాకర్‌నాయుడు తెలిపారు. టిడిపి మండల నాయకురాలు మునగపాటి సునీత సుబ్బరాజు , మండల నాయకులు మెట్టుకూరు కృష్ణారెడ్డి సభ్యత్వాలపై ప్రత్యేక చొరవ చూపారన్నారు. రాష్ట్ర ఐటి శాఖామంత్రి నారా లోకేష్ గతంలో మండలంలో చేపట్టిన యువగళం పాదయాత్ర యువతకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. రాబోయేరోజుల్లో పార్టీ సభ్యత్వాల గడువుపెంచితే రాష్ట్రంలోనే ఆత్మకూరు నియోజకవర్గం ప్రధమస్థానంలో నిలుస్తుందన్నారు.

## ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన అధికారులు




**కందుకూరు, జనవరి 17, ప్రభాతవార్త :** కందుకూరు టౌన్ పరిధిలోని అన్ని ప్రైవేటు ఎరువులు షాపులను మండల వ్యవసాయాధికారి వి.రాము ఆధ్వర్యంలో నెల్లూరు భూసార పరీక్ష సహాయ వ్యవసాయ సంచాలకులు కే.కన్నయ్య కందుకూరు పట్టణంలోని ప్రైవేటు ఎరువుల షాపులను ఆకస్మిక తనిఖీ చేశారు. వారి దగ్గర నిల్వ ఉన్న యూరియా, డీఏపీ ఇతర ఎరువులు ఈ పాస్ మిషన్‌లోని స్టాక్, గోడౌన్‌లోని స్టాక్‌ను పరిశీలించి, రైతులకు బిల్లులు సక్రమంగా ఇస్తున్నారా లేదా అని పరిశీలించి, తనిఖీ చేశారు. ప్రైవేటు డీలర్లు అందరూ షాపుల ముందు డీలర్ షాపు పేరు, లైసెన్స్ నెంబర్, అడ్రస్ బోర్డు చూపించాలని, తప్పనిసరిగా మీ యొక్క లైసెన్స్‌లో ఎరువులను సరఫరా చేసే కంపెనీల ఉత్పత్తులను ఫారం ఓ ద్వారా పొందుపరుచుకోవాలని, ఎరువుల ఎంఆర్పీ రేట్లకు మాత్రమే విక్రయించాలని, రైతుకు రసీదు ఇవ్వాలని, నోటీసు బోర్డులో అమ్మకపు రేట్లు, నిల్వ చూపించాలని,బిల్ బుక్‌లో రైతు సంతకం, డీలర్లు సంతకం ఉండాలని, పాస్ పుస్తకంలో రైతు విస్తీర్ణం బట్టి, బయోమెట్రిక్ ఆధారంగా వేలిముద్ర వేసుకుని ఎరువులను పంపిణీ చేయాలని తెలియజేశారు. లేనిచో అట్టి వారిపై ఎరువుల చట్టం 1985 ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తదుపరి ఎలక్ట్రానిక్ మిషన్ ద్వారా నిల్వ ఉన్న ఎరువులు, భౌతికంగా నిల్వ ఉన్న ఎరువులను పరిశీలించారు. అలాగే పురుగు మందుల డీలర్లు లైసెన్స్, కంపెనీ ఉత్పత్తి చేసే పీసీ ఫారంలను పరిశీలించారు. రైతులుపైన తెలియజేసిన వివరాల ప్రకారం రైతులు గమణించి వ్రాత పూర్వకంగా మీ మండల వ్యవసాయాధికారికి ఫిర్యాదు చేసి తగు సూచనలు సలహాలు పొందవచ్చని తెలియజేశారు.

## నేడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

**కందుకూరు, జనవరి 17, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు, నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా నేడు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉదయం 9.30గంటలకు పట్టణంలోని స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని శ్రీ వెంగమాంబ కళ్యాణ మండపం నందు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సభ నిర్వహించబడును. అనంతరం మెగా రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారని నియోజకవర్గంలోని ఎన్టీఆర్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



## కండలేరులో 55.864 టీయంసీల నిటిమట్టం



**కండలేరుడ్యాం(రాపూరు),జనవరి17ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జళాశయంలో శుక్రవారం ఉదయానికి 55,864 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో సోమశిల.కండలేరు వరద కాలువ ద్వారా 180 క్యూసెక్కులు ఇన్‌ఫ్లోగా జళాశయంలోకి వస్తుండగా అవుట్‌ఫ్లోగా జళాశయం హెడ్ రెగ్యులేటర్ నుండి 975 క్యూసెక్కులు,1వ బ్రాంచి కెనాల్ ద్వారా 70 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 10 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 110 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1095 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

## అటవీ ఉత్పత్తుల తయరీ ద్వారా జివనోపాధి పెంపోందించుకోవాలి



**రాపూరు,జనవరి17ప్రభాతవార్త :** పోదుపు సంఘాలలోని వి,డి,వి,కె సంఘాలు అటవీ ఉత్పత్తులు తయారు చేసి విక్రయించడం ద్వారా వారీ జివనోపాధిని పెంచుకోవాలని ఐడిడిఓ పిఓ పరిమళ కోరారు. శుక్రవారంరాపూరు సంఘమిత్ర కార్యలయంలో వి.డి.వి.కె సభ్యులకు మారెడు గడ్డలతో సన్నారి షరభత్ తయారి ఎలా చేసుకోవాలో శిక్షణ ఇవ్వడం జరిగింది. దీంతో పాటు ఉసిరి కాయలతో ఆమ్లా క్యాండీ తయారీ, కుంకుడు కాయలతో పౌడర్ తయారీపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మరేడు గడ్డలు, ఉసిరి కాయలు, కుంకుడు కాయలు అడవులలో దొరుకుతాయాని వీటిని సేకరించి పైన చెప్పిన విధంగా తయారు చేసుకోని మహిళలు వారి జివనోపాధిని పెంపోందించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎపియం రాధా,సిసి శ్యామల,విఓఎలు,పలువురు వి.డి.వి.కె సభ్యులు తదితరులున్నారు.

## ఎమ్మెల్యే కురుగోండ్ల సోదరుని మృతికి చెన్ను నివాళి

**రాపూరు,జనవరి17ప్రభాతవార్త :** వెంకటగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ సోదరుడు శేఖర్ ఆకస్మిక మరణించడంతో పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి శుక్రవారం గుంటూరులోని ఆయన నివాసానికి వెల్లి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణను ఆయన పరమార్శించి ఆయన సోదరుని మృతికి సంతాపం తెలిపారు. ఈయన వెంట టిడిపి మండల యవ నేత చెన్ను అశోక్ రెడ్డి, నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరంరెడ్డి మదు సూధన్ రెడ్డి మాజీ ఏయంసీ వైస్ ఛైర్మన్ గంగిశెట్టి వెంకటేశ్వర్లు రాపూరు సొసైటీ సిఇఓ సన్నుబోయిన పెంచలనరసింహం,డిప్యూటీ తహశిల్ధార్ అశోక్ తదితరులున్నారు.

## ఉదయగిరి మండలంలోని ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలి

**ఉదయగిరి, జనవరి 17, ప్రభాతవార్త :** కొండకింద ప్రాంతాలైనటువంటి బండగానపల్లి, గంగులవారి చెరువుపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంను మండల వ్యవసాయాధికారి ఆంజనేయులు నాయక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు వరి పంటను వేసిన రైతులను ఉద్దేశించి ఈ పంట నమోదు చేసుకున్న వారు ఎవరు కూడా కనిష్ట మద్దతు ధర కంటే తక్కువ ధరకు వరి పంటను అమ్మవద్దని సూచించారు. బయట తక్కువ ధరకు దళారులు కొనుగోలు చేస్తే గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలియజేయాలని సూచించారు. తరువాత ప్రభుత్వ పరంగా వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పంటను ప్రభుత్వమే కొంటుందని వివరించారు. ప్రస్తుతం ప్రభుత్వం జారీ చేసిన ఎంఎస్పీ ధరల వివరాలు వివరించారు. క్వింటాకు కామన్ రకం ధర వివరాలు వివరించారు. క్వింటాకు కామన్ రకం ధర అయితే రూ.2300, గ్రేడ్ -ఏ రూ.2320 ఉన్నట్లు తెలియజేశారు. తరువాత క్షేత్రస్థాయిలో సందర్శించి వరిలో ఉల్లికోడు, ఆకు ముడత, మొక్కజొన్నలో కత్తెర పురుగులను గుర్తించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచనలు చేశారు. రైతులందరూ తప్పనిసరిగా రబీ ఈ పంట నమోదు చేసుకోవాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వినోద్, రైతులు, గ్రామ వ్యవసాయ



## ఆటోలు నిర్దేశించిన ప్రాంతాల్లోనే ఆపాలి

**కోవూరు జనవరి 17 ప్రభాతవార్త :** రహదారిలో ప్రయాణించే ఆటోలు తమ ఇష్టానుసారంగా ఎక్కడంటే అక్కడ రోడ్డు మధ్యలో ఆపివేసి ప్రయాణికులను ఎక్కించుకోవడం, దించడం మంచి పద్దతి కాదని, దీని వలన ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం అవుతాయని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ పేర్కొన్నారు. కోవూరులోని సర్కిల్ కార్యా లయ ప్రాంగణంలో శుక్రవారం రవాణా వారోత్స వాల్లో భాగంగా కోవూరులోని అన్ని ఆటో స్టాండ్ డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవర్ యూనిఫారం ధరించి ఆటోకు సంబంధించిన ధృవీకరణ పత్రాలు, లైసెన్స్ తప్పక ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా ఆటోలో పాటలు పెట్టి సౌండ్ బాక్సులతో వాతావరణం కాలుష్యం చేయవద్దని ఈ సందర్భంగా ఆయన ఆటో డ్రైవర్లకు హెచ్చరికలు జారీ చేశారు. నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి ప్రతి ఆటో ప్రయాణించాలని , ఉల్లంఘించిన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లతో పాటు కోవూరు పోలీసులు ఉన్నారు.



## రీ సర్వే పారదర్శకంగా చేపట్టాలి

**కోవూరు జనవరి 17 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని కోవూరు పంచాయతీ పరిధిలో చేపట్టనున్న భూముల రీ సర్వే కార్యక్రమాన్ని పారదర్శ కంగా ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి చేపట్టేలా సంబంధిత గ్రామ సర్వేయర్ల బృందం ప్రత్యేక దృష్టి పెట్టా లని తహసీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం కోవూ రుకు సంబంధించిన భూముల రీ సర్వే కార్యక్రమంపై గ్రామస్థాయి సర్వేయర్ల బృందంతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వేకు సంబంధించి కోవూరు పంచాయతీ పరిధిలో ఉన్న రైతులు కూడా తమవంతు పూర్తిస్థాయిలో సహకారాన్ని ఈ సర్వే బృందానికి అందజేయాలన్నారు. దీనికి సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో సంప్రది ంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ నాజర్, మండల సర్వేయర్ రమేష్‌గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు , గ్రామ సర్వేయర్లు ఉన్నారు.



## ముగ్గుల పోటీల నిర్వహణ అభినందనీయం

**నెల్లూరు,జనవరి17 ప్రభాతవార్త-విద య :** సంక్రాతి పండుగను పురస్కరించుకుని మన ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో మహిళలలకు ముగ్గుల పోటీలను నిర్వహించటం అభినందనీయమని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, కోర్ కమిటి సభ్యులు గునుకుల కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక కొత్తూరు అరుంధ తీవాడలో నిర్వహించిన ముగ్గుల పోటీలు, బహుమతుల ప్రధానోత్స వ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. పేదలకు కూడా ముగ్గల పోటీలను నిర్వహించటం గర్వకారణమని దీనికి కారకులైన మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాసులు అభినందనీయులని కొనియాడారు. విజేతలకు బంగారం,వెండి, వంటి విలువైన బహుమతులు ఇచ్చి ప్రోత్సహించటం సమానత్వానికి నిదర్శ నమన్నారు. ఈ కార కృక్రమంలో తాను ముఖ్యఅతిధిగా పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌కూడా కూలాలు, మతాలు అన్నీ ఒక్కటే అని నమ్మిన వ్యక్తిఅని పేర్కొన్నారు. కూటమి ప్రభు త్వంలో అందరూ సంతోషంగా ఉండాలని కోరారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్ర మంలో కుమార్,రాజాగాలి, మోష, గురుబ్రహ్మాం, ఎస్‌కే కరిముల్లా, చంద్ర మౌళి, పల్లాల మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## లెప్రసీ ఇంటింటి సర్వేపై ఆరోగ్య సిబ్బందికి శిక్షణ

**వేపినాపి(రాపూరు),జనవరి17ప్రభాతవార్త :** లెప్రసీ వ్యాధి గుర్తింపుకై జరిగే ఇంటింటీ సర్వేపై శుక్రవారం వేపినాపి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 20వ తేది నుండి ఫిబ్రవరి 2వ తారీఖు వరకు ఈ లేప్రోసీ కేసు డిటక్షన్ కాంపయిన్ కార్యక్ర మం వుంటుందని, ఈ సర్వేలో పాటించాల్సి న సూచనలను సిబ్బందికి వారు శిక్షణ ఇచ్చారు. లేప్రసి వ్యాధి లక్షణాలు, వ్యాధి వ్యాపించు విధానం, చికిత్స పద్దతులు, లేప్రసీ సర్వే సమయంలో పాటించాల్సి న పద్దతు లుపై అవగాహన నిర్వహించారు సర్వే సమయంలో కేసులు బయట పడుండా వుంచిన కేసులను ఈ సర్వేలో గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ ప్రమీలా రాజకుమారి, రాపూరు లోకేటెడ్ పిహెచ్‌సి మెడికల్ ఆఫిసర్ జుఫీ బాను, సూపర్‌వైజర్లు, ఆరోగ్యకార్యకర్తలు, యంఎల్‌హెచ్‌పిలు, అశాలు వున్నారు.



## ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం బ్రోచర్ ఆవిష్కరణ

**కావలి, జనవరి17 ప్రభాతవార్త :** కావలి వైకుంఠపురంలోని నైస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ అండ్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ కార్యాలయంలో ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం బ్రోచర్‌ను కావలి మున్సిపల్ డీఈ సాయి రాం శుక్రవారం ఆవిష్కరించారు. విట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బ్రోచర్‌ను ఆవిష్కరించారు. బిటెక్, డిగ్రీ విద్యార్ధులకు సంబంధించి ఎఐసిటిఇ, ఎపియస్‌హెచ్‌ఇ వారి అనుమతితో ఈ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. మున్సిపల్ డీఈ సాయిరాం మాట్లాడుతూ నేటి సాంకేతికవిద్య మారుతున్న తరుణంలో ప్రతి విద్యార్థి తమయొక్క జ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానంవైపు దూసుకుపోవాలని తెలిపారు. సాంకేతికరంగంలో ఎన్నో సంవత్సరాల అనుభవం ఉన్న నైస్ వ్యవస్థాపకుడు వెంకారెడ్డికి ఈ ఇంటర్న్‌షిప్ ఇచ్చే అవకాశం లభించడం అభినందనీయమన్నారు. విట్స్ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్ మాట్లాడుతూ ప్రస్తుతం కంప్యూటర్ సైన్స్ సాంకేతికరంగంలో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటాసైన్స్, రోబోటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి అంశాలపై రియల్‌టైమ్‌వారిచే క్లాసులు జరపాలన్నారు. అలాగే కోర్సు పూర్తి అయిన తర్వాత ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. విట్స్ సీనియర్ ప్రొఫెసర్ సుబ్బయ్య మాట్లాడుతూ ఇంటర్న్ షిప్ చేయడానికి మహానగరాలకు వెళ్లి లక్షలరూపాయలు ఖర్చుచేయాల్సి వస్తున్న తరుణంలో కావలిలో 30 సంవత్సరాలనుంచి అనుభవంఉన్న నైస్‌నందు చేరి విలువైన డబ్బును, సమయాన్ని ఆదా చేసుకోవాలని కోరారు. నైస్ కంప్యూటర్స్ వ్యవస్థాపకుడు, డైరక్టర్ ఆళ్ల వెంకారెడ్డి మాట్లాడుతూ తనకు వచ్చిన ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకుని సంబంధిత విద్యార్ధులకు సరైన మార్గదర్శనం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫ్యాకల్టీ శ్రీనాధ్, పలువురు విద్యావేత్తలు పాల్గొన్నారు.



## మండలంలో పొలం పిలుస్తోంది



**అనంతసాగరం, జనవరి17,ప్రభాతవార్త:** మండల ంలోని వరికుంటపాడు, పాతాళపల్లి గ్రామాల్లో శుక్రవారం వ్యవసాయాధికారి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి రైతు పంట నమోదు చేయిం చుకో వాలని తద్వారా వ్యవసాయ శాఖ ద్వారా లభించే అన్ని పథకాలకు అర్హులవు తారన్నారు. అదే విధంగా కౌలు రైతు కార్డులు తీసుకున్న ఆయా రైతులు కూడా వ్యవసాయ పథకాలకు అర్హులవుతారన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం వచ్చిన వెంటనే తెలియజేస్తామని ఈలోపు సోషల్ మీడియాలో వచ్చే ఏ విధమైన యాప్‌లను నమ్మవద్దని ఏమైనా సందేహాలుంటే సమీప రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ రైతులు సుబ్బయ్య, పద్మారెడ్డి, విఏఎలు పాల్గొన్నారు.

## ప్రతి సచివాలయంలో ప్రధానమంత్రి చిత్రపటాన్ని ఏర్పాటుచేయాలి



**జలదంకి, జనవరి17,ప్రభాతవార్త:** మండలంలోని ప్రతి సచివాలయంలో దేశ ప్రధాని నరేంద్రమోది చిత్రపటాన్ని తప్పనిసరిగ ఏర్పాటుచేయాలని భారతీయ జనతాపార్టి మండల అధ్యక్షుడు ముడి కిషోర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సచివాలయాల్లో పిఎం చిత్రపటాలను ఆయన పార్టీ నేతలతో కలసి పంచాయతి కార్యదర్శికి అందజేశారు. ఈసందర్భంగ మాట్లాడుతు మండలంలోని కొన్ని సచివాలయాలలో ప్రదాని చిత్రపటాలు ఆవిష్కరించకపోవడంపై పెదవివిరిచారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్న నేటికి పిఎ ఫోటోలు కార్యాలయాలలో లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రధానిని విస్మరించడాన్ని ఏమనుకోవాలని కిషోర్‌రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రధాని చిత్రపటాలను ఏర్పాటుచేసే చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ర కిసాన్‌మోర్చా నాయకుడు చల్లా హనుమారెడ్డి, రాష్ట్ర యువమోర్చా ఉపాధ్యక్షుడు వడ్డే శ్రీనాద్‌రెడ్డి, మండల ప్రదానకార్యదర్శి వంటేరు రాకేష్, యువమోర్చా నాయకులు ఆతిన చైతన్యయాదవ్, బీమవరపు మహేష్‌లు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ వర్ధంతిని జయప్రదం చేయండి



**జలదంకి, జనవరి17, ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టి వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మ డి ఆంధ్రప్రదేశ్ మాజి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతిని విజయ వంతం చేయాలని ఆపార్టీ మండల అధ్యక్షడు పులిగుంట మధుమోహన్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలనో ఈమేం కు పిలుపుని చ్చారు. స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో ఉదయం పది గంటల కు కార్యక్రమం చేపడుతున్నామని కావున మండలంలోని కూటమి నేతలు, ఎన్‌టిఆర్ అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొనిజయప్రదం చేయాలని విజ్ఞప్తిచేశాడు.

## ఫాగింగ్ ప్రారంభించిన కోవూరు పంచాయతీ



**కోవూరు జనవరి 17 ప్రభాతవార్త:** కోవూరు పంచా యతీ పరిధిలో దోమల నివారణకు గాను. కోవూ రు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు ప్రత్యేక. దృష్టి సారించారు.. ఈ మేరకు శుక్రవా రంరాత్రి దోమల నివారణకు గాను ఫాగింగ్ కార్యక్ర మాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ గ్రామ సర్పంచ్ వై విజయ సూచనల మేరకు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజల ఆరో గ్యాన్ని దృష్టిలో పెట్టుకొని దోమల నివారణ కు గానుఈ ఫాగింగ్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో నీ.ప్రజలు కూడా తమ చెత్తాచెదారాలను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను ఉపయోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉద్యోగులు పారిశుద్ధ్య.కార్మికులు ఉన్నారు.

## టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న పమిడి రవికుమార్‌చౌదరి



**కావలి, జనవరి17 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ రాష్ట్రకార్యదర్శి, దగదర్తి మండల మనుబోలుపాడుకు చెందిన పమిడి రవికుమార్‌చౌదరి తెలుగుదేశంపార్టీ శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. శుక్రవారం లక్షరూపాయలు చెల్లించి ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే దగుమాటి చేతులమీదుగా సభ్యత్వకార్డును పమిడి అందుకున్నారు. శాశ్వత సభ్యత్వం తీసుకున్న రవి కుమార్ చౌదరిని ఎమ్మెల్యే దగుమాటి అభినంది ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలఅద్యక్షుడు నాయుడు రాంప్రసాద్, ఏఎంసి మాజీ డైరక్టర్ తిరివీధి ప్రసాద్, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర.. స్వేచ్ఛదివాస్- ఎంపీడీఓ



**ఉదయగిరి, జనవరి 17, ప్రభాతవార్త :** ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర..స్వేచ్ఛ దివాస్ నిర్వహించాలని ఉదయగిరి ఎంపీడీఓ అప్పాజీ తెలిపారు. శుక్రవారం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలని లక్ష్యంతో ఈ కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. నెలకొక దిమ్‌తో 12 మాసాలకు 12 ధీమ్‌లతో కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

## ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి మృతి



**సైదాపురం, జనవరి 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దేవరవేమూరు గ్రామానికి చెందిన పరవస్తు శ్యామ్‌సుందర్(33) గత నెల 24న ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో నెల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పుల బాధలు తట్టుకోలేక శ్యామ్‌సుందర్ మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు వారి బంధువులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని, ఈ విషయమై పోలీసులకు సమాచారం అందించామని కుటుంబ సభ్యులు తెలిపారు.

## సర్వే కార్యక్రమం పారదర్శకంగా చేపట్టాలి



**కోవూరు జనవరి 17 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో జనవరి 20వ తేది నుంచి చేపట్టనున్న కుష్టు వ్యాధి సర్వే కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టేలా సంబంధిత ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్ అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లెప్రసీ, ఎన్‌సీడీసీడీపై ఆరోగ్య సిబ్బందికి ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వే కార్యక్రమాన్ని పారదర్శకంగా ప్రభుత్వం ఇచ్చిన సూచనల ప్రకారం విజయవంతంగా నిర్వహించేలా దృష్టి పెట్టాలన్నారు. ప్రధానంగా ఈ వ్యాధిని ప్రారంభ దశలో కనుక్కుంటే ఈ కుష్టు వ్యాధిని పూర్తిగా నయం చేయడానికి అవకాశం ఉందన్నారు. ప్రతి ఆశా కార్యకర్త , ఒక మగ వాలంటీర్ ఇంటింటికీ వెళ్లి ఈ సర్వే కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ వ్యాధిపై ప్రజలకు ఉన్న అపోహలను తొలగించేలా ఆరోగ్య సిబ్బంది తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సీడీసీడీ సర్వేని ఏ విధంగా చేపట్టాలో డీపీఎంవో ఆర్. నరసారెడ్డి, షకూర్‌లు ఆరోగ్య సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఇలియాజ్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## మార్చిలోగా వసతి గృహాల మరమ్మతులు పూర్తి కావాలి



**కోవూరు జనవరి 17 ప్రభాతవార్త :** కోవూరు ఏఎస్‌డబ్ల్యూ సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు, ఇందుకూరుపేట మండలాల్లో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు ఇటీవల ప్రభుత్వం 80.50 లక్షల మేర నిధులు విడుదల చేయడం జరిగిందని ఏఎస్‌డబ్ల్యూ తిరుపతయ్య అన్నారు. కోవూరులోని ఏఎస్‌డ బ్ల్యూ కార్యాలయంలో శుక్రవారం సంక్షేమాధి కారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వసతి గృహంలో ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి పనులు చేపట్టాలన్నారు. ముఖ్యంగా వసతి గృహానికి అవసరమైన మేర విద్యార్థులకు ఉపయోగపడే రీతిలో పనులు చేపట్టాలన్నారు. అదేవిధంగా మార్చిలో నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలకు సంబంధించి సంబంధిత సంక్షేమాధికారులు ప్రత్యేక దృష్టి విద్యార్థులపై పెట్టి నూరుశాతం ఫలితాల సాధనే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. ఈ సమీక్షలో సంక్షేమాధికారులు బి. వెంకటయ్య, వెంకట్రావు, నాగరాజు, రాంబాబు, కార్యాలయ పర్యవేక్షకులు దయాకర్, తదితరులు ఉన్నారు.

## పెద్దపట్టపుపాలెంలో గోవా మద్యంబాటిళ్లు సీజ్



**కావలి, జనవరి17 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం పెద్దపట్టపు పాలెం గ్రామంలో చట్టవిరుద్ధంగా గోవా రాష్ట్రానికి చెందిన సుంకం చెల్లించని మద్యం సీసాలను కావలి ప్రొహిబిషన్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ శుక్రవారం దాడులుచేసి సీజ్‌చే శారు. దాదాపు 60 సీసాలను పట్టుకున్నారు. మద్యం విక్రయిస్తున్న ప్రళయకావేరి ప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నారు. భూపతిరాజు వద్ద కొనుగోలుచేసినట్లు తెలియడంతో అతనికోసం గాలింపుచర్యలు చేప ట్టారు. ప్రసాద్‌ను కోర్టుకు హాజరుప రచగా న్యాయమూర్తి రిమాండ్ ఇచ్చి నట్లు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ ఎం.దేవిక, కావలి ఎక్సైజ్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. కేసు విచారణ నిమిత్తం అసిస్టెంట్ కమీషనర్ పి.దయాసాగర్, నెల్లూరు ఆర్.జగదీష్‌రెడ్డి, నెల్లూరు జె.రమేష్‌లు పాల్గొన్నారు.

## పంచాయితీలో చెత్తను ఎప్పటికప్పుడు తోలగించాలి

**రాపూరు, జనవరి17ప్రభతవార్త :** మండల కేంద్రమైన రాపూరులో చెత్తను ఎప్పటికప్పుడు తోలగించాలని రాపూరు యంపీడీఓ మారెళ్ళ భవాని శుక్రవారం పంచాయితీ సిబ్బందికి సూచించారు. రాపూరులో పలువురు పరమార్శకు వచ్చిన పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, టిడిపి యువనేత చెన్ను అశోక్ రెడ్డిలు పట్టణంలో పలు ప్రాంతాలలో చెత్త పేరుకుపోయిన దృశ్యాలు చూసి వెంటనే యంపీడీఓకు ఫోన్‌లో దీనిపై మాట్లాడారు. మండల కేంద్రంలో ఇలా చెత్త పేరుకు పోతే పంచాయితీ సిబ్బంది ఎమి చేస్తున్నారని ప్రశ్నించారు. దీంతో యంపీడీఓ పాత బస్టాండ్ ప్రాంతంలో పర్యటించి అక్కడ వున్న చెత్తను శుభ్రపరిపించారు. అలాగే మిగిలి వున్న పలు ప్రాంతలలో చెత్తను కూడా శనివారంలోపు శుభ్రపరచాలని పంచాయితీ సెక్రటరీ ధనమ్మను ఆదేశించారు.

## నేడు సంగంలో ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు



**సంగం జనవరి 17 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సంగంలో శనివారం ఉదయం 9 గంటలకు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో ఎన్‌టిఆర్ సర్కిల్ నందు ఘనంగా ఎన్‌టిఆర్ 29వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చనున్నట్లు మండల పార్టీ అద్యక్షులు గుళ్ళపల్లి శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. అలాగే హస్పటల్‌లో పండ్లు,బ్రెడ్‌లు పంపిణి,అన్నదాన కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహిం చను న్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం నాయకు లు, కార్యకర్తలు,క్లష్టర్ ఇన్‌చా ర్జిలు,ప్రజాప్రతినిదులు,అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఉదయగిరి సీడీపీఓగా శారద బాధ్యతలు స్వీకరణ



**ఉదయగిరి, జనవరి 17, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి శిశు సంక్షేమ శాఖ సీడీపీఓగా శుక్రవారం టి.శారద శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె కావలి ఐసీడీఎస్ కార్యాలయంలో ఏసీ డీపీఓగా పని చేస్తున్న టి.శారద ఉదయగిరి ఐసీడీఎస్ సీడీపీఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టు పరి ధిలోని అంగన్‌వాడీ కేంద్రాలు సమయపాలన పాటించాలని కోరారు. ప్రభుత్వం ద్వారా చిన్నారులు బాధితులు, గర్భవతులకు అందించే పోషక పదార్థాలు సకాలంలో అందించాలని సూచి ంచారు.

## అనాధలను వృద్ధులను ఆదరించాలి



**బిట్రగుంట జనవరి 17 ప్రభాతవార్త:** సమాజంలో నిరుపేదలను వృద్ధులను అనాధలను ఆదరించి ఆదు కోవాలని కావలి లోక్ అదాలత్ సభ్యులు ఎం మాల కొండ రెడ్డి పేర్కొన్నారు బోగోలు మండ లం మంగ మూరు రోడ్ భవాని ఎడ్యు కేషనల్ ట్రస్ట్ నందు అనాధలకు అన్నదా నాలు చేయటం సంతోష దాయ కమని తెలిపారు. బిట్రగుంటకు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ యారం ప్రశాంతి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఆదరణ కేంద్రం నందు అనాధలకు భోజనాలు పండ్లు అందజేసినారు. సాఫ్ట్వేర్ ప్రశాంతి మాట్లాడుతూ మనం ఎదుగుతూ సమాజంలో వృద్ధులను అనాధలను ఆదరించాల్సి న అవసరం ప్రతి ఒక్కరిపై ఉన్నదని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఆదరణ కేంద్రం డైరెక్టర్ కి సింహాద్రి రావు,యారం శ్రీనివాసుల రెడ్డి, బొడ్డు ప్రభాకర్ రెడ్డి,నోటి ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొని అనాధలకు అన్నదానం చేసి పండ్లు అందజేసినారు.

## కుష్టువ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలి



**సైదాపురం, జనవరి 17, ప్రభాతవార్త :** మండలంలో కుష్టు వ్యాధి లక్షణాలు కలిగి ఉన్న వారిని గుర్తించాలని సైదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి నిత్యప్రశాంతి తెలిపారు. సైదాపురంలో ఉన్న పీహెచ్‌సీలో ఎల్సీడీసీపై ఆశా వర్కర్లకు, ఏఎన్‌ఎంలకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి నిత్యప్రశాంతి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఎల్సీడీసీ సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీంతో ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు గ్రామాల్లో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి కుష్టువ్యాధి సర్వేని చేయాలని తెలిపారు. వ్యాధిని ప్రారంబదశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం అవుతుందని, ముందుగా ఈ వ్యాధి గుర్తించి చికిత్స చేసుకుంటే ప్రారంభ దశలోనే నయం చేయవచ్చని దీని వలన వచ్చే అంకవైకల్యాన్ని నివారించవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ సొరకాయల చిట్టి, పుష్పమ్మ, సూపర్‌వైజర్ శ్రీనివాసులు, ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్షలకు సర్వం సిద్ధం




**ఉదయగిరి, జనవరి 17, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి ప్రభుత్వ పాఠశాల నందు 18వ తేదీన నవోదయ ప్రవేశ పరీక్ష ఉదయం 11.30గంటల నుండి మధ్యాహ్నం 1.30గంటల వరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి నందు జరుగుతుందని, ఈ ప్రవేశ పరీక్ష నందు మొత్తం 264 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని, 11 మంది ఇన్విజిలేటర్లను, చీఫ్ సూపరింటెండెంట్ ఆఫీసరుగా వి.బాలకేశవులుని, డిపార్టుమెంటల్ ఆఫీసర్‌గా యమునా లక్ష్మిని ఈ ప్రవేశ పరీక్షకు నియమించారని ఉదయగిరి మండల విద్యాశాఖాధికారి-2 తోట శ్రీనివాసులు తెలియజేశారు. ఈ ప్రవేశ పరీక్షకు కేటాయించిన ఇన్విజిలేటర్లు అందరూ ఉదయం 10గంటలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరికి రావాలని తెలియజేశారు.

## అక్రమ విద్యుత్‌తో గేదె మృతి.. రూ.95వేలు నష్టం



**ఉదయగిరి, జనవరి 17, ప్రభాతవార్త :** ఉదయగిరి గండిపాలెం రోడ్డులో ఉన్న గంగిరెడ్డిపల్లి గ్రామ ఇసమల్లి కుంట పక్కనే ఉన్న వ్యవసాయ పొలానికి ఏర్పాటు చేసిన అక్రమ విద్యుత్ కంచెకు గేదె బలి అయిపోయింది. రూ.95వేలు పెట్టి కొన్న గేదె విద్యుత్ షాక్‌కు బలైపో వడ ంతో యజమాని గంగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దేవ ండ్ల శ్రీనివా సులు లబోదిబోమంటున్నాడు. అక్రమ విద్యు త్‌కు గేదె బలి అయిన విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు వచ్చి సంఘటన స్థలాన్ని అక్రమ విద్యు త్ కంచెను పరిశీలించారు. ఉదయగిరి గండిపాలెం రహ దారి పక్కనే చేను ఉండటంతో జంతువులకే కాకుం డా అటు సంచరించే మనుషులకు వ్యవ సాయ పొలాలు తిరిగే వారికి కూడా ప్రమాదం తప్పిందని గ్రామస్తులంటున్నారు. అక్రమ విద్యుత్ కంచెలు వ్యవసాయ పొలాలకు ఉపయోగించడం పట్ల విద్యుత్ అధికారులు గాని, పోలీసులు కాని పూర్తి స్థాయిలో అవగాహన కల్పించకపోవడం వలన ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని అక్రమ విద్యుత్ వాడకం దారుపైకఠిన చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కావని ప్రజలు సూచిస్తున్నారు.

## నేడు టిడిపి కార్యాలయంలో ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు



**కలువాయి జనవరి 17 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం స్థానిక టిడిపి కార్యాలయం నందు ఉదయం 9.30 గంటలకు వేడుకలు నిర్వహించనున్నట్లు టిడిపి మండల కన్వీనర్ గోనుగుంట వెంకటేశ్వర్లునాయుడు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు క్లష్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇంచార్జిలు బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీనాయకులు, అభిమానులు కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## కావలి ఏరియావైద్యశాలలో కోళ్లదిన్నె గ్రామానికిచెందిన ఇరువర్గాలు దాడులు ఏరియావైద్యశాలలో పోలీసుల హడావిడి



**కావలి, జనవరి17 ప్రభాతవార్త :** బోగోలుమండలం కోళ్లదిన్నె గ్రామంలో ఇరువర్గాలు దాడులు చేసుకు న్నారు. గాయపడినవారు కావలి ఏరియావైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం ఉన్నపళంగా కోళ్లదిన్నె గ్రామానికి చెందిన ఇరువర్గాలవారు కావలి ఏరియావైద్యశాలలో బహిరంగదాడులు చేసుకు న్నారు. కావలి ఏరియావైద్యశాల ఆవరణం ఉద్రిక్త తకు దారితీసింది. కేకలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. దీంతో, కావలి వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఫిరోజ్ పోలీసుసిబ్బందిని ఏరియావైద్యశాలకు తరలించారు. మళ్లి ఒకరిపై ఒకరు దాడులు చేసుకోకుండా పోలీసులు పహారాకాస్తున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అభివృద్ధికి శ్రీకారం చుట్టిన కాకర్ల



**ఉదయగిరి, జనవరి 17, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల కేంద్రంలోని డిగ్రీ కాలేజీ నూతన భవన నిర్మాణం కొరకు కాలేజీ ప్రాంగణంను శాసనసభ్యులు కాకర్ల సురేష్ పరిశీలి ంచారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయగిరి డిగ్రీ కాలే జీను అభివృద్ధి పరిచే ఆలోచనలో భాగంగా భవన నిర్మాణం, మరమ్మత్తుల కొరకు ఐదు కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని, నూతన భవన నిర్మాణం కొరకు కాలేజీ ప్రాంగణ ంను పరిశీ లించామని, సంబంధిత అధికారులకు పక్కా ప్రణాళిక నమూనాను తయారు చేయమని సూచనలు ఇవ్వగా, తద్వారా భవన నిర్మాణ నమూనాలో మరలా మరలా మార్పులు చేయకుండా భవన నిర్మాణమును చేపట్టాలని కాంట్రాక్టర్‌ను, అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## కిశోర బాలబాలికల వికాసం కొరకు చైతన్యం అవసరం : సిడిపిఒ





**ఆత్మకూరు, జనవరి17,ప్రభాతవార్త:** ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో శుక్రవారం సిడిపిఒ పి.సునీలత ఆధ్వర్యంలో కిశోరివికాసం పై మండల స్థాయిలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా సిడిపిఒ సునీలత మాట్లాడుతూ దేశ జనాభాలో 11నుండి18 సంవత్సరాల వయసుగల కిశోరి బాలబాలికలు 20శాతం ఉన్నారని,వారు తెలిసి తెలియని వయసులో మానసికంగా, ఆరోగ్యపరంగా, విద్యాపరంగా అనేక ప్రమాదాలకు గురవుతున్నారన్నారు.వారిని ఆప్రమాదాలనుండి కాపాడేందుకు ఆరోగ్యం, విద్య, భద్రత గురించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని రూపొందించిందన్నారు. ఇందుకోసం గ్రామస్థాయిలో , మండల స్థాయిలో సచివాలయ సిబ్బందికి, ఆరోగ్య సిబ్బందికి, అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణనిస్తున్నామన్నారు. వారు గ్రామాల్లో , పట్టణాల్లో కిశోర బాలబాలికలకు అవగాహన కల్పిస్తారన్నారు. మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్ ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్, అర్బన్, రూరల్ వైద్యాధికారులు అనూష, అస్మ, సిఐ గంగాధర్‌రావ్ తదితరులు మాట్లాడుతూ యువత తొందరపాటు నిర్ణయాలు తీసుకొనకుండా తమజీవితాలను మంచి మార్గంలో నడుపుకునేం దుకు అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా తల్లిదండ్రులు కూడా పిల్లలకు సన్నిహితంగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రయత్నించాలన్నారు. విద్యాపరంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి, తమను తాము ఎలా రక్షించుకోవాలనే విషయాలపై అవగాహన పెంచాలన్నారు. కిశోర బాలికలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న బాల్యవివాహాలు, అక్రమరవాణా , లైంగిక వేధింపులకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం కిశోరి వికాసం పోస్టర్స్‌ను విడుదల చేశారు.బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దాం అనే ప్రతిజ్ఞను చేయించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎం.రత్నమ్మ,ఎన్.కె. నారా యణమ్మ, ఎన్. నాగేశ్వరమ్మ, డి.పద్మావతి, గ్రెడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శ్రీహరి,ఒఎస్‌సి కన్సల్టెంట్‌జి.సాధన,లీగల్ అడ్వకేట్ ఎన్.ప్రశాంతి, రీసోర్స్ పర్సన్స్, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఎన్‌టిఆర్ వర్ధంతి



**బుచ్చి జనవరి 17 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెం నగర పాలక పంచాయితీలోని బెజవాడ గోపాల్‌రెడ్డి పార్కు వద్ద శనివారం దివంగతనేత ఎన్‌టిఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య, కనిగిరి రిజర్వాయర్ నీటి సంఘం అధ్యక్షులు బత్తల హరికృష్ణా తెలిపారు.ఉదయం 10 గంటలకుఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనివారు తెలిపారు.మండలంలోని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు,ఎన్‌టిఆర్ అభిమానులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## ఎన్ జి జి ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని కలిసిన పెంచలయ్య



**నెల్లూరు, జనవరి 17, ప్రభాతవార్త – కలెక్టరేట్** : ఏపీ ఎన్ జి జి ఓ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలపర్తి విద్యాసాగర్‌ని శుక్రవారం ఎన్జీవో హో మ్‌లో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు లక్కాకుల పెంచలయ్య మర్యాదపూర్వకంగా కలిసి పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ సంబంధించి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళారు. అలాగే పెండింగ్లో ఉన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించవలసిందిగా ఈ సందర్భంగా తెలియజేసారు.

## ఆర్వోప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**లింగసముద్రం, జనవరి 17, ప్రభాతవార్త** సంక్షేమం, అభివృద్ధి సమానంగా ప్రజలకు అందించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తుందని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి 8గంటలకు మండలంలోని యర్రరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని ఉట్లవారిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను, నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి మంచినీటి సమస్య లేకుండా చేయాలని మంచి ఆలోచనతో ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇక నుండి గ్రామస్తులందరికి మినరల్ వాటర్ అందుబాటులో ఉంటుందని చెప్పారు. అంతకముందు శాసనసభ్యులను బాణసంచాలు కాలుస్తూ పూలు చల్లుతూ, మేళతాళాల మధ్య ఘన స్వాగతం పలికారు. రామాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, ఎంపీడీఓ కట్ట శ్రీనివాసులు, విశ్వనాధపురం సర్పంచ్ బొలినేని నాగేశ్వరరావు, అడపా రంగయ్య, సోంపల్లి మనోహర్, టీడీపీ నాయకులు రాజారపు మాలకొండయ్య, ఉట్లపల్లి మాధవరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నగరంలో మహిళ ఆత్మహత్య

**నెల్లూరు క్రైమ్, జనవరి 17 ప్రభాతవార్త :**చిన్న మనస్పర్ధలు, కుటుంబ కలహాల నేపథ్యంలో క్షణికావేశంలో ఒక మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నగరంలో శుక్రవారం చోటు చేసుకుంది. వెంకటగిరికి చెందిన చెంచయ్య, రాజేశ్వరి(40) దంపతులు నగరంలోని మధ్వపతివారి వీధిలో నివాసముంటున్నారు. వీరికి సురేష్, శ్రావణి అని ఇద్దరు పిల్లలు ఉన్నారు. చెంచయ్య సమీపంలోని ఒక అపార్ట్మెంట్లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. భార్యాభర్తల మధ్య గత కొంతకాలంగా నగదు లావాదేవీలు విషయంలో చిన్న చిన్న ఘర్షణలు జరుగుతుండేవి. ఈ క్రమంలో చెంచయ్యపై అలిగి రాజేశ్వరి కొద్దిరోజుల కిందట వెంకటగిరి వెళ్లిపోయారు. తిరిగి గురువారం రాత్రి నెల్లూరుకి వచ్చిన రాజేశ్వరి తమ ఇంట్లో మహిళలలో దుస్తులు ఉండడాన్ని గమనించి భర్త, కుమారులు ఇద్దరితో గొడవపడ్డారు. అనంతరం చెంచయ్య నిద్రకు ఉపక్రమించగా, సురేష్ తల్లితో గొడవపడి బయటకు వెళ్ళిపోయాడు. వెంటనే ఇంట్లోకి వెళ్లిన రాజేశ్వరిచీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకుపాల్పడ్డారు.ఇంటికి తిరిగి వచ్చిన సురేష్ తన తల్లి ఉరివేసుకు ఉండడాన్ని గమనించి, తండ్రితో కలిసి ఆమెనుకెందుకు దించి సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించగా, సురేష్ ఫిర్యాదు పై చిన్న బజారు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## జీవితమనేది ఒకపోరాటం...పడినప్పుడే ఎలా నిలబడాలో నేర్చుకుంటాం : ఎమ్మెల్యే



**కావలి, జనవరి17 ప్రభాతవార్త** జీవితమనేది ఒకపోరాటమని, పడినప్పుడే ఎలా నిలబడాలో నేర్చుకుంటామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తన దైనశైలిలో తెలిపారు. కెకెఆర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మినిక్రికెట్ టెన్నిస్‌బాల్ టోర్నమెంట్ విజేతలకు ఎమ్మెల్యే చేతులమీదుగా బహుమతులు అందచేశారు. విజేతలైన టీమ్, పొలిటికల్ టీమ్‌లు కలిసి సరదాగా క్రికెట్ ఆడారు. బ్యాటింగ్, బౌలింగ్‌చేసి ఎమ్మెల్యే దగుమాటి క్రీడాకారులను ఉత్సాహపరచి, ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. గెలిస్తే గర్వపడడం, ఓడిపోతే కృంగిపోవడం చేయకూడదన్నారు. మనసును ఏకాగ్రతగా ఉంచుకుంటే విజయం లభిస్తుందన్నారు. కష్టాన్ని ఇష్టంగా మలుచుకుంటే దేనినైనా సాధించవచ్చునన్నారు. కష్టపడందే విజయం దక్కదన్నారు. జీవితంలో ఏదైనా మొదట సుఖాన్నిచ్చేది చివరకు దు:ఖాన్ని మిగులుస్తుందన్నారు. అదే కష్టాలతో ప్రారంభమైతే విజయాలతో, సుఖాలతో ముగుస్తుందన్నారు. ప్రతిఒక్కరూ ఓటమినుండి గుణపాఠం నేర్చుకుని విజయానికి నాందిపలకాలన్నారు. టోర్నమెంటును నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలిపట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, లీగల్‌సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, స్థానిక వార్డుఇన్‌చార్జి ప్రళయకావేరి మల్లికార్జున, ఎమ్మెల్యే అల్లుడు బినీత్‌రెడ్డి, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాలచక్ర కొలమానమే క్యాలెండర్



**నెల్లూరు, జనవరి 17, ప్రభాతవార్త–వైద్యం** కాలచక్ర కొలమానమే క్యాలెండర్ అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వంగల సుజాత అన్నారు. కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరం నందు క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ ఇంగ్లీష్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తేదీలు,తిథులు, వారాలు,నెలలు, శుభ ఘడియలు నిర్ణయించే కొలమానమే క్యాలెండర్ అని ఆమె పేర్కొన్నారు. నిత్య జీవనంలో కుల, మత, ధనిక, పేద వర్గాలకు సంబంధం లేకుండా ప్రపంచంలోనే మానవు లందరూ నిత్యం గమణించే మహోత్తరమైన శక్తి క్యాలెండర్‌కి ఉందని ఆమె అన్నారు. పండుగలు, మహనీయుల జయంతిలు, వర్ధంతిలు తెలియజేసే క్యాలెండర్‌ను చిన్నప్పటి నుండి విద్యార్థులకు పరిచయం చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ షేక్ ఖాదర్‌వల్లి, పీహెచ్‌పీ శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, నరసాపురం ప్రసాద్, దేవర కొండ శ్రీనివాసులు, నంద్యాల మాలిని తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏకి నిధులు ఎందుకు విడుదల చేయలేదు



**నెల్లూరు, జనవరి 17, ప్రభాతవార్త–వైద్యం** కేంద్ర ప్రభుత్వం గిరిజన బడుగు లకు మహర్దశ ధర్తి ఆభాజన్ జాతీయ గ్రాం ఉత్కర్ష అభియాన్ కింద రూ.155 కోట్లు నిధులను విడుదల చేసిందని, అయితే మైదాన ప్రాంత గిరిజన ఐటీడీఏకి నిధులు ఎందుకు విడుదల చేయలేదని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు, మైదాన ప్రాంత గిరిజన రాష్ట్ర కన్వీనర్ పొట్లూరు శ్రీనివాసులు ప్రశ్నించారు. శుక్రవారం ఆయన సీఎం చంద్రబాబుకి మైదాన ప్రాంత గిరిజనులకు జరుగుతున్న అన్యాయాలపై లేఖ రాసినట్లు శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సందర్భంగా విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలలో గిరిజనుల అభివృద్ధికి మంజూరు చేసింది. మీరు ఆ గ్రాంట్ మొత్తం ఏజెన్సీ ప్రాంతాల్లో ఐటీడీఏలకు కోటి రూపాయల వంతున కేటాయించారు. మిగిలిన మొత్తాన్ని ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధికి కేటాయించారు. కానీ మైదానం ప్రాంతంలోని ఐటీడీఏకి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. మీ దృష్టిలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న వారే గిరిజనులా, మైదానం ప్రాంతాలలో ఉన్న గిరిజనులు, గిరిజనులు కారాని ఆయన సూటిగా ప్రశ్నించారు. గత 5 ఏళ్ళుగా నెల్లూరు జిల్లాలో ఉన్న ఐటీడీఏకి నిధులు లేక అల్లాడుతున్న గిరిజనులు జీవితాలు మీ దృష్టికి రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మైదాన ప్రాంత గిరిజనులు వారి అవసరాలకు రూ.5, రూ.10,రూ.20ల వడ్డికి తెచ్చుకొని వడ్డీలు కట్టలేక ప్రభుత్వం మంజూరుచేసిన గృహాలను,స్థలాలను వడ్డీ వ్యాపారులకు విక్రయించుకుంటున్నారన్నారు. కూటికి, గుడ్డకు, తలదాచుకునే గూడులేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మీరు మైదానం ప్రాంత గిరిజనుల స్థితిగతులు మీద విచారణ జరిపించి, నెల్లూరు జిల్లాలో ఉన్న ఐటీడీఏకి నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేస్తున్నానన్నాడు. అదేవిధంగా కళ్యాణ లక్ష్మీ పథకంలో ఉన్న గిరిజన వధువు, వరుడు ఇరువురు ఎస్ఎస్‌సీ పాస్ అయి ఉండాలనే నిబంధన తొలగించి గిరిజనులకు జీవనాధారం కల్పించి సహాయం చేయాల్సిందిగా సీఎంని కోరారు.

## ఎల్సిడీసీపై ఎన్జీవోలకు అవగాహన

**నెల్లూరు, జనవరి 17, ప్రభాతవార్త –వైద్యం** నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయంలోని డిఈంహెచ్ఓ ఛాంబర్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వంగల సుజాత ఎల్సిడీసీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నెల్లూరు జిల్లాలో కుష్టు వ్యాధిపై పని చేస్తున్న వివిధ స్వచ్ఛంద సంస్థలు పాల్గొని తమ వంతు కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఐటీ అనే స్వచ్ఛంద సంస్థ కుష్టి వ్యాధిపై తాము చేస్తున్నటు వంటి కార్యక్రమాలను తెలియజేయడమైంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఖాదర్‌వల్లి, జిల్లా కుష్టు, టీబీ అధికారి జిల్లాలో స్వచ్ఛంద సంస్థలు చేయాల్సిన పనులు గురించి ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరుగు ఎల్సీడీసీ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల యొక్క పాత్రను వారు చేయాల్సిన విధులను తెలియజేశారు. కుష్టు శాఖకు సంబంధించిన సిబ్బంది డిస్ట్రిక్ న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేంద్రబాబు, నరసిం హులు, ప్రసాద్ ఆచారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంబంధించినటువంటి సిబ్బంది పాల్గొన్నారు.

## రాధన్నను సన్మానించిన అనూప్‌రెడ్డి



**కోవూరు జనవరి 17 ప్రభాతవార్త :** కోవూరు మండల వైసీపీ అధ్యక్షుడుగా నియమితులైన అత్తిపల్లి అనూప్‌రెడ్డి శుక్రవారం స్థానిక పచ్చిపాల అతిథి గృహంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనూ ప్‌రెడ్డి మాట్లాడుతూ కోవూరు మండలంలో వైసీపీ పార్టీ పూర్తిస్థాయిలో బలోపే తానికి తమవంతుగా సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అనం తరం రాధాకృష్ణారెడ్డిని శాలువా, బొకేతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువ నాయకులు ఉన్నారు.

## శాశ్వత సభ్యత్వం పొందిన రాష్ట్ర కార్యదర్శి మన్నేటి



**ఉదయగిరి, జనవరి 17, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఏఎంసీ చైర్మన్, మన ఫౌండేషన్ వ్యవస్థాపకులు మన్నేటి వెంకటరెడ్డి శుక్రవారం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. భారతదేశంలోనే సభ్యత్వానికి జీవిత భీమా వర్తింపచేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆయన అన్నారు. సాధారణ కార్యకర్తలు సభ్యత్వ నమోదు చేయించుకోవడానికి వేలాదిగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, శాసనసభ్యులు కాకర్ల సురేష్ నేతృత్వంలో రాబోయే ఐదేళ్లలో ఉదయగిరి నియోజకవర్గ రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయని ఉపాధి, అభివృద్ధి అవకాశాలు యువతకు లభిస్తాయని ఆయన అన్నారు. సభ్య త్వ నమోదు మరింత వేగవంతం చేయాలని సూచించారు.

## శాశ్వత సభ్యత్వం తీసుకున్న మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న యాదవ్



**ఉదయగిరి,జనవరి17,ప్ర భాత వార్త** తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం పట్ల నాయ కులు ఆసక్తి చూపాలని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్లసురేష్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీశాశ్వతసభ్యత్వం తీసుకున్న ఉదయగిరి మండల కన్వీ నర్ చింతనబోయిన బయన్నని ఉదయగిరి శాసనసభ్యులు కా కర్ల సురేష్ ప్రత్యేకంగా అభినం దించారు.

## ఫైబర్‌నెట్‌పై విజిలెన్స్ దర్యాప్తు



**కోవూరు జనవరి 17 ప్రభాతవార్త** :కోవూరు మండలంలోని గంగవరం,పాటూరు,వేగూరు, కోవూరు గ్రామ పంచాయతీల్లో గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసి ఉన్న ఫైబర్ నెట్‌పై శుక్రవారం నెల్లూరు విజిలెన్స్ సీఐ ఏ.శ్రీహరిరావు ఆధ్వర్యంలో విజిలెన్స్ బృందం నిశిత పరిశీలన చేపట్టారు. ప్రధా నంగా దీనికి సంబంధించి ఫైబర్‌నెట్ కనెక్షన్ ఇచ్చారా.. ఇందులో ఏయే మెటీ రియల్ వాడారు.. ఏ ప్రభుత్వ కార్యాలయానికైనా దీని ద్వారా కనెక్షన్ ఇచ్చారా.. ఈ ఫైబర్‌నెట్ మిషన్‌లో నిర్దేశించిన ప్రమాణాల్లో మెటీరియల్స్ వాడారా అనే విషయాలపై ఈ విజిలెన్స్ బృందం నిశిత పరిశీలన చేపట్టింది. గత వైసీపీ ప్రభుత్వంలో ఈ ఫైబర్‌నెట్‌ను పంచాయతీల్లో ఏర్పాటు చేశారే తప్ప వాటి ద్వా రా ఎక్కడికి కనెక్షన్ ఇచ్చిన దాఖలాలు లేవు.ఈ నేపథ్యంలో శుక్రవారం విజి లెన్స్ బృందం నిశిత పరిశీలన చేపట్టడం గమనార్హం. ఈ పరిశీలనలో విజిలెన్స్ ఏఈ వెంకటరెడ్డి, ఏపీ ఫైబర్‌నెట్ ఇంజనీర్ నవీన్, తదితరులు ఉన్నారు.

## రైతులు విద్యుత్ వేళల మార్పుకు సహకరించాలి



**కోవూరు జనవరి 17 ప్రభాతవార్త** : కోవూరులోని 132 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు ఉన్నందున కోవూరు మండల పరిధిలోని వేగూరు, ఇనమడుగు స బ్ స్టేషన్‌ల పరిధిలో ఉన్న గ్రామాలకు వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్ సరఫరా వేళలకు ఈ నెల 18, 19 తేదీల్లో మార్పు చేయడం జరిగిందని ట్రాన్స్‌కో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె. మ ధుసూ దన్‌రెడ్డి అన్నారు. కోవూరులోని కార్యాల యంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ వేగూరు, ఇనమడుగు సబ్‌స్టేషన్ల పరిధిలో ఉన్న గ్రామాల్లో రైతులకు త్రీ ఫేస్ సరఫరా ఉదయం 4 గంటల నుంచి 8 వరకు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి 7 వరకు ఇవ్వడం జరుగుతుందని ఈ రెండు రోజుల పాటు విద్యుత్ సరఫరా సమయాల్లో మార్పును వ్యవసాయ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## రావూస్‌లో సియోక్ ప్రాంగణ ఎంపికలు



**నెల్లూరు,జనవరి17 ప్రభాతవార్త–విద్య** నగరంలోని స్థానిక రావూస్ డిగ్రీ కళాశాలలో సియోక్ కార్పొరేట్ సంస్థ ఉద్యోగుల కోసం ప్రాంగణ ఎంపికలను నిర్వహించింది. ఈ ఎంపికల్లో వివిధ పోటీలను నిర్వహించగా 32మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైయ్యారు.ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వై.కోటేశ్వరరావు, డైరెక్టర్ వై.శివసంకేత్‌లు మాట్లాడుతు తమ విద్యాసంస్థల్లో విద్యార్థులు ఉద్యోగులుగా మారాలన్నదే తమ అభిమతమన్నారు. క్రమం తప్పకుండా తాముప్రముఖ కంపెనీలతో ఒపందాలు కుదుర్చుకుని ఉద్యోగమేళాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు 5లక్షల ప్యాకేజీ రావటం సంతోషంగా ఉందన్నారు. తమ విద్యాసంస్థల్లో ఇంటర్,డిగ్రీ ,పిజీ, బిఈడి, ఎంఈడి, సిఏ,సిఎంఎ వంటి కోర్సుల్లో సాంకేతికతను జోడించి ఉత్తమ బధనను అందిస్తున్నామన్నారు. విద్యాసంస్థల సిఈఓ ఎన్.శివారెడ్డి మాట్లాడుతు ప్రాంగణ ఎంపికలను నిర్వహించిన సియోక్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కంపెనీ హెచ్ఆర్ బృందం, విద్యాసంస్థల ఉద్యోగుల తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ సహకార శాఖ డైరీ ఆవిష్కరణ



**నెల్లూరు, జనవరి 17, ప్రభాతవార్త – కలెక్టరేట్** ఆంధ్రప్రదేశ్ సహకార శాఖ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2025 సంవత్సరము డైరీని నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్ చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. సహకార శాఖ డైరీ సహకారశాఖ అధి కారులు రోజువారీ విధి నిర్వహణ ఉపయోగపడేలా ఉందని కార్తీక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకారశాఖ అధికారిగురప్ప,శాఖప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పూర్తి దశలో ఉన్న కంప్యూటరీకరణ గురించి వివరించారు.

## ఎంపీడీఓ కార్యాలయం ఏఈవోగా బాధ్యతలు చేపట్టిన సీహెచ్ పద్మజ



**ఉదయగిరి, జనవరి 17, ప్రభాతవార్త** మం డల కేంద్రమైన ఉదయగిరి ఎంపీడీఓ కార్యాల యం ఏవోగా సీహెచ్ పద్మజ శుక్రవారం బా ధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఏవోరేణుక బదిలీపై వెళ్లడంతో గత కొద్ది నెలలుగా ఖాళీ ఏర్పడింది. ఈమె జలదంకి మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై ఉదయగిరి ఏవోగా బాధ్యతలు చేపట్టారు. ఆమె మాట్లాడుతూ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే వారికి సకాలంలో సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామన్నారు.

## అనుమతి లేని నిర్మాణాలను గుర్తించి నోటీసులు జారీ చేయండి : కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి 17,ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ పరిధిలో అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలు అదనపు అంతస్తులు ఇతర కట్టుబడులను గుర్తించి యజమానులకు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ సూర్యతేజ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక ఆత్మకూరు బస్టాండు, జేమ్స్ గార్డెన్, రామ్మూర్తి నగర్, రామలింగాపురం తదితర ప్రాంతాలలో కమిషనర్ శుక్రవారం పర్యటించారు. బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని శానిటేషన్ విభాగం అధికారులు సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. ఇంటింటి చెత్త సేకరణ 100 జరపాలని, గార్బేజ్ పాయింట్లు, ఫ్లోర్ పాయింట్లు లేకుండా ప్రతి వీధిని పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. భూగర్భ డ్రైనేజీ విధానంపై ప్రజలకు అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరూ తమ ఇంటి డ్రైన్ కు అనుసంధానం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా రోడ్ల వెంబడి దంపు చేసి ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించేలా విద్యుత్ శాఖ వారికి తెలియజేయాలని కమిషనర్ సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తున్న ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అనధికార ఫ్లెక్సీలు, అడ్వర్టైజ్మెంట్ బోర్డులను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. అనంతరం స్థానిక రామలింగాపురం కూడలిలోని అన్నా క్యాంటీన్ ను కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంటీన్లో ప్రజలకు అందుతున్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. రామ్ మోహన్ రావు, ఈ.ఈ. రహంతు జానీ, హార్టికల్చర్ ఏ.డి. ప్రదీప్ కుమార్, రెవిన్యూ ఆఫీసర్ ఇనాయతుల్లా, అసిస్టెంట్ సిటీ ప్లానింగ్ ఆఫీసర్ ప్రకాష్ బాబు, సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో పూర్తిస్థాయి వసతులు ఏర్పాటు చేస్తాం : ఎమ్మెల్యే



**వెంకటాచలం,జనవరి 17,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వసతుల కల్పనే లక్ష్యం 15 రోజుల్లో వెంకటాచలం సీ.హెచ్.సీకి సీఎస్ఆర్ నిధులతో పరికరాలు త్వరలోనే పొదలకూరు సీ.హెచ్.సీలో డయాలసిస్ సేవలు ప్రజలు కూడా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలివెంకటాచలం సీ.హెచ్.సీ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డివెంకటాచలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో అన్ని వసతులు కల్పిస్తున్నాం ఆస్పత్రి ఆవరణలో అడవిని తలపించేలా ఉన్న చెట్లను తొలగించడంతో పాటు మార్చురీ గదికి సిమెంట్ రోడ్డు వేయించాం ఎస్ఇఐఎల్(సెంబ్ కార్ప్) కంపెనీ సహకారంతో రూ.53 లక్షలతో 15 రోజుల్లో పరికరాలు సమకూర్చబోతున్నాం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నాం సర్వేపల్లి నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన పరికరాల కోసం ఎస్ఇఐఎల్ (సెంబ్ కార్ప్) కంపెనీ రూ.1.90 కోట్లు ఖర్చుపెడు తోంది ప్రభుత్వ ఆస్పత్రులలోనే కాన్పులు జరిగేలా క్షేత్ర స్థాయి వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలి పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో త్వరలోనే మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా డయాలసిస్ సెంటర్ ప్రారంభిం చబోతున్నాం వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రభుత్వ ఆస్పత్రులను పట్టించుకున్న పాపాన పోలేదు టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇటు ప్రభుత్వ నిధులతో పాటు అటు ప్రైవేటు కంపెనీల సీఎస్ఆర్ నిధులతో సాధ్యమైనన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నారు.

## 2026 కల్లా నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో సీసీ రోడ్లు : ఎమ్మెల్యే



**కలిగిరి, జనవరి 17 ప్రభాతవార్త** 2026 జూన్ చివరినాటి కల్లా ఉదయగిరి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో పూర్తి స్థాయిలో సిమెంటు రోడ్లు పూర్తి చేయడం జరుగుతుందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. శుక్రవారం కలిగిరి మండలంలోని రావులకోల్లు గ్రామంలో రూ.40 లక్షలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన నిర్వహించారు. అలాగే పలు మినీ గోకులాలు ప్రారంబించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ పూసల వెంగప నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలిగిరి మండలం నుండే కాక నియోజకవర్గ స్థాయిలో నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు. ఉదయగిరి నియోజకవర్గం వెనుకబడి వుందని రాబోయే 10 సంవత్సరాలలో నాలుగు సమస్యలను పూర్తిగా తీర్చేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ అశిస్సులు తనకు మెండుగా వున్నాయన్నారు. నియోజకవర్గంలోని తాగునీరు, సిమెంటు రోడ్లు,వైద్యము, విద్య సమస్యలను పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు.నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉపాధి అవకా శాలు కల్పించేందుకు ఉదయగిరికి అనేక కంపేనీలను త్వరలో తీసు రావడం జరుగుతందని తద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. సోమశిల ఉత్తర కెనాల్ ద్వారా ప్రతి ఇంటికి తగు నీరు అందించి మంచినీటి కొరత తీరుస్తామన్నారు. ప్రతి గ్రామంలోను మట్టి రోడ్ల స్థానంలో పూర్తిగా సిమెంటు రోడ్లు వేస్తామన్నారు.చెట్ల పెంపకం, పాడి పశువుల కోసం మినీ గోకులాలు, గ్రామాల అభివృద్ధి తద్వారా పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. తెలుగు దేశం పార్టీ ప్రతిష్ట కోసం బూత్ స్థాయి, గ్రామ స్థాయి నుంఇ పార్టీని బలోపేతం చేసి నియోజకవర్గంలో తెలుగుదేశానికి తిరుగులేదని నిరూపించుకుంటామన్నారు. రావలకోల్లు సర్పంచ్ వెంగప్ప నాయుడు ఎంతో కష్టపడి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటున్నారని నియోజకవర్గంలోని 142 గ్రామ పంచాయితీల సర్పంచ్‌లు కూడా ఇదే విధంగా తమ పంచాయితీలను అభివృద్ది చేసుకునేందుకు ముందుకు వస్తే తన వంతు సహాయ సహకారాలను అందిస్తానన్నారు.టిడిపి పార్టీ సభ్యత్వాలు నియోజకవర్గంలో లక్షకు చేరువలో వున్నాయని, శాశ్వత సభ్యత్వాలు కూడా 50 దాటినాయని తెలిపారు. సభ్యత్వాలు మరింత చేసి టిడిపికి గట్టి పట్టువున్న నియోజకవర్గంగా ఉదయగిరిని ముందుంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి,టిడిపి మండల ప్రసిడెంట్ కృష్ణా రెడ్డి, యంపీపీ మెట్టుకూరి శిరీషా, బాసిం నరసింహ నాయుడు, పవిత్ర స్కూల్ అధినేత ఎండ్లూరు వెంకటేష్ చౌదరీ, గంజాం రాఘవేంద్ర, ఎండ్లూరి శ్రీనివాసులు, బాబు,సిహెచ్ సుబ్బా రెడ్డి, సతీష్ బాబు, యంపీడీఓ ,పంచాయితీ రాజ్ డిఇ,తదితర అధికారులు,పెద్ద ఎత్తున పార్టీ నాయకులు క్యాకర్తలు వున్నారు.